క్లుప్తంగా

విధుల బహిష్కరణ

నకిరేకల్ : జనగామ పోలీస్‌స్టేషన్‌లో న్యాయవాద దంపతులపై జరిగిన ఘటనను ఖండిస్తూ నకిరేకల్ మున్సిపల్ కోర్టులో బుధవారం న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పూజర్ల శంభయ్య, న్యాయవాదులు మనోహర్, మంగ సైదులు, నర్సింహారెడ్డి, మల్లేషం, మురళీకృష్ణ, వెంకటనారాయణ, పాపయ్య, నాగరాజు, ఉదయ్‌కుమార్, సంతోష్ పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

మర్రిగూడ: అక్రమంగా తరలిస్తున్న సుమారు 5 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని మర్రిగూడ పోలీసులు బుధవారం పట్టుకున్నారు. ఎస్‌ఐ కె.రంగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సంస్థాన్ నారాయణపురం మండలంలోని వాచ్యా తండాకు చెందిన వాకుడోతు శ్రీధర్ మర్రిగూడ మండలంలోని లెంకలపల్లితోపాటు సమీప గ్రామాల్లో పీడీఎస్ బియ్యాన్ని కిలోకు రూ.10 చొప్పున కొనుగోలు చేసి తన టాటా ఏస్ వాహనంలో తరలించి అధిక ధరలకు వ్యాపారులకు విక్రయిస్తున్నాడు. బియ్యం తరలిస్తున్న వాహనంతో పట్టుబడిన అతడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

మర్రిగూడ : మండల కేంద్రంలోని కేజీబీవీలో ఖాళీగా ఉన్న రెండు అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ గురువారావు తెలిపారు. బుధవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ఆసక్తి అనుభవం కలిగిన వారి నుంచి ఈ నెల 8 వరకు దరఖాస్తులను సమర్పించాలన్నారు. అనంతరం తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేస్తారని తెలిపారు.

ఎస్‌ఎఫ్‌ఐ నేత మృతి

నకిరేకల్ : మున్సిపాలిటీలోని బాబాసాహెబ్ గూడెంలో ఎస్‌ఎఫ్‌ఐ నకిరేకల్ డివిజన్ మాజీ అధ్యక్షుడు సలోజు హరీందర్ బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని కాంగ్రెస్ నేత దైద రవీందర్, సీపీఎం పట్టణ కార్యదర్శి వంటెపాక వెంకటేశ్వర్లు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సాకుంట్ల నర్సింహ, వంటెపాక కృష్ణ, ఏర్పుల తాజేశ్వర్, భూపతి వెంకటనారాయణ, అమీర్‌పాష, గింజల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

బీపీ మండల్‌కు నివాళి

నల్లగొండ టౌన్: మండల్ డే సందర్భంగా బుధవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నల్లగొండలో బీపీ మండల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దుడుకు లక్ష్మీనారాయణ, కొండూరు సత్యనారాయణ, వంగూరు నారాయణయాదవ్, ప్రసన్నకుమార్, చెరుపల్లి సదాశివ, చల్లా కోటి, నాగార్జున, కె.శంకర్, బక్కతట్ల వెంకన్న, గడ్డం దశరథ పాల్గొన్నారు.

నేత్ర దానం

నల్లగొండ టౌన్: గుండెపోటుతో మృతి చెందిన నిడమనూరు మండలం ఎర్రబెల్లి గ్రామానికి చెందిన కోడి శ్రీరాములు నుంచి నల్లగొండ లయన్స్ క్లబ్ నీలగిరి ఐఎంఏ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి కార్నియా సేకరించారు. కోడి శ్రీరాములు మృతి వార్త తెలుసుకున్న లయన్స్ క్లబ్, ఐఎంఏ సభ్యులు బాధిత కుటుంబాన్ని సంప్రదించారు. వారు నేత్రదానం చేయడానికి అంగీకరించడంతో డాక్టర్ పుల్లారావు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ హరినాథ్, ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ అనితారాణి గ్రామానికి చేరుకుని శ్రీరాములు మృతదేహం నుంచి కార్నియా (కంటి నల్లగుడ్డు) సేకరించారు. నేత్రదానానికి అంగీకరించిన శ్రీరాములు కుటుంబ సభ్యులు నిర్మల, పవన్‌కుమార్, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ రాజశేఖర్‌లను అభినందించి భక్త కన్నప్ప బిరుదు అందజేశారు. నేత్రదాన చేయాలనుకునే వారు 9948143299 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నకిరేకల్ : మండల మాదిగ ఉద్యోగుల సమాఖ్య(ఎంఎస్‌ఎఫ్) నూతన కార్యవర్గాన్ని నకిరేకల్‌లో బుధవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా గుండ్లపల్లి నాగరాజు, గౌరవ అధ్యక్షుడిగా కదిరె శ్రీరాములు, ప్రధాన కార్యదర్శిగా వంటెపాక రాంబాబు, ఉపాధ్యక్షుడిగా నకిరేకంటి కరుణాకర్ ఎన్నికయ్యారు. ఎంఎస్‌ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు కందికంటి అంజయ్య, జిల్లా అధ్యక్షుడు మామిడి సైదులు, నియోజకవర్గ అధ్యక్షుడు వంటల వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బొజ్జ వేణుగోపాల్, వంటల ఆనంద్‌బాబు, ఎర్ర వెంకటనారాయణ, చింత ఎల్లయ్య, పండుగ వేణుగోపాల్, తాటిపాముల సైదులు, బొజ్జ శ్యాం తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ఉద్యోగుల బదిలీ

కనగల్ : దర్వేశిపురం శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవస్థానానికి బుధవారం బదిలీపై ఇద్దరు ఉద్యోగులు వచ్చినట్లు ఈఓ జల్లేపల్లి జయరామయ్య తెలిపారు. నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జి.నాగేశ్వర్‌రావు, చెర్వుగట్టు పార్వతి జడల రామలింగేశ్వరస్వామి ఆలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ కే.రాజయ్య దర్వేశిపురం ఆలయానికి వచ్చారని పేర్కొన్నారు. ఇక్కడ పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ చిలకరాజు లింగయ్య చెర్వుగట్టు రామలింగేశ్వర స్వామి ఆలయానికి, చనగాని లింగస్వామి వెలిమినేడు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానానికి బదిలీపై వెళ్లారు. నూతనంగా వచ్చిన ఉద్యోగుల తోపాటు బదిలీపై వెళ్లిన ఉద్యోగులు అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీనియర్ అసిస్టెంట్ జినుకుంట్ల చంద్రయ్య, కూసం ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రుణాల మంజూరులో జాప్యం

- రూ.1.50 లక్షలలోపు రుణాలు మాఫీ చేసిన ప్రభుత్వం
- తిరిగి రుణాలు ఇచ్చేందుకు ఆలస్యం చేస్తున్న బ్యాంకు అధికారులు
- ఇబ్బందులు పడుతున్న రైతులు



మునుగోడు: దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించడం లేదనే చందంగా ఉంది బ్యాంకు అధికారుల తీరు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం రైతుల రుణాలను ఇప్పటివరకు రూ.1.50 లక్షల లోపువారికి మాఫీ చేసింది. అయితే బ్యాంక్ అధికారులు రుణమాఫీ అయిన రైతులకు తిరిగి వెంటనే నూతన రుణాలు ఇవ్వాల్సి ఉంది. కానీ రైతులకు నూతన రుణాలు అందించడంలో బ్యాంక్ అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారు. నూతన రుణం ఇచ్చేందుకు రైతులను బ్యాంక్ చుట్టూ తిప్పించుకుంటున్నారు.

మునుగోడు కెనరా బ్యాంక్‌లో..

మునుగోడు మండల వ్యాప్తంగా దాదాపు 15 వేలకుపైగా రైతులు ఉన్నారు. అందులో దాదాపు ఆరు వేల మంది రైతులు మునుగోడు కెనరా బ్యాంక్‌లో రుణాలు పొందారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.లక్ష లోపు రుణాలు 800 మందికి, రూ.1.50 లక్ష లోపు రుణాలు 1200 మందికి మొత్తం దాదాపు రెండు వేల మందికి మాఫీ అయ్యాయి. అందులో ఇప్పటి వరకు కేవలం 500 మంది రైతులకు నూతన రుణాలు ఇచ్చారు. నేటికీ దాదాపు 1500 మంది రైతులు రుణం కోసం నిత్యం బ్యాంక్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఇదేమిటని బ్యాంక్ అధికారులను పలువురు రైతు సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తే.. తాము రోజుకు 80 మందికి చొప్పున దాదాపు 500 మంది రైతుల రుణాలు ఇచ్చామని, మిగిలిన రైతులకు రుణాలు అతి త్వరలో అందిస్తామని చెబుతున్నారు. రుణాలు ఇవ్వకపోవడంతో పంటల సాగుకు ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు తీసుకుని పెట్టుబడి పెట్టాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని నూతన రుణాలు వేగంగా అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

పదిహేను రోజులకు రమ్మన్నారు

నాకు ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ వచ్చింది. తిరిగి రుణం ఇవ్వాలని మూడు రోజుల క్రితం కెనరా బ్యాంక్‌కు వెళ్లాను. కొంత వడ్డీ బాకీ ఉందంటే చెల్లించాను. కానీ నూతన రుణం ఇచ్చేందుకు కనీసం పదిహేను రోజులు పడుతుందని, పదిహేను రోజుల తరువాత రమ్మని బ్యాంక్ అధికారులు చెప్పారు.

–గుర్రం నర్సింహ, రైతు చీకటిమామిడి

ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



నకిరేకల్ : చేనేత దినోత్సవంలో పాల్గొన్న పద్మశాలి సంఘం నాయకులు



నార్కట్‌పల్లి : అమ్మనబోలులో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చేనేత ఐక్యవేదిక సభ్యులు

నకిరేకల్ : పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలో బుధవారం చేనేత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ, కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చేనేత సంఘం మాజీ అధ్యక్షులు చిలుకూరి లక్ష్మీనర్సయ్య, రావిరాల మల్లయ్య, పద్మశాలి సంఘం అధ్యక్షుడు దుస్స సత్యనారాయణ, యలగందుల కృష్ణమూర్తి, చిలుకూరి అంజయ్య, పెండెం రాములు, పెండెం ఆంజనేయులు, చిట్టిప్రోలు యాదగిరి పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : జాతీయ చేనేత దినోత్సవాన్ని మండలంలోని అమ్మనబోలు, బ్రాహ్మణవెల్లెంల గ్రామాల్లో తెలంగాణ చేనేత ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ వేదిక జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోచం వెంకటేశ్వర్లు గ్రామంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి రాపోలు గాయిత్రి, చెరుకుపల్లి పరమేశ్వరం, చెరుపల్లి రఘుపతి, మిర్యాల నర్సింహ, ఈపూరి నర్సింహ, నాగార్జున, రాములు, రాపోలు సంతోష్, మాజీ సర్పంచ్ బద్దం వరమ్మ, రాంరెడ్డి, కొంపెల్లి సైదులు, రాపోలు వెంకటేశ్వర్లు, పోచం రామలింగయ్య, మార్కొండయ్య, మల్లేశం, సోమనాథం, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని సంరక్షించాలి

నల్లగొండ టూటౌన్: పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మొక్కలను విరివిగా నాటి సంరక్షించాలని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ అన్నారు. స్వచ్ఛదనం–పచ్చదనంలో భాగంగా బుధవారం నల్లగొండలోని వివిధ వార్డుల్లో మొక్కలు నాటి నీరు పోశారు. అదేవిధంగా డ్రెయినేజీలలో పూడికలు తీయడంతోపాటు వివిధ కాలనీల్లో గుంతల రోడ్లను కంకర. డస్టు పోయించి చదును చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రజలు సహకరించాలన్నారు.ఆర్డీఓ రవి, కంకనాల నాగిరెడ్డి, సమ్మద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డైట్‌లో 'స్వచ్ఛదనం–పచ్చదనం'

నల్లగొండ: స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం నల్లగొండలోని డైట్ కళాశాలలో డీఎల్ఎడ్ ఛాత్రోపాధ్యాయులు పిచ్చి మొక్కలు తొలగించి పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు. అనంతరం మొక్కలు నాటారు. కళాశాల ప్రిన్సిపాల్ కానుగుల నరసింహ, అధ్యాపకులు భానుప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ టూటౌన్: మొక్క నాటి నీరుపోస్తున్న మున్సిపల్ అధికారులు

చిట్యాల: స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో వన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎంపీడీఓ ఎస్‌పీ.జయలక్ష్మి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి సిద్ధి వీర సోమయ్య, టీపీ ఝాన్సీ, డాక్టర్ మాధవి, ఫీల్డ్ అసిస్టెంట్ మర్రి రమేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చెరుకు సైదులు, జనార్దన్, జన్నపాల శ్రీను పాల్గొన్నారు.

దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

చిట్యాల: ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ దళితులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ డిమాండ్ చేశారు. ఎస్సీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో చిట్యాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా దళిత కుటుంబాలకు రూ.12 లక్షలు ఇవ్వాలని, ప్రభుత్వ కాంట్రాక్టు పనుల్లో 18 శాతం రిజర్వేషన్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇళ్లు లేని దళిత కుటుంబాలకు స్థలంతోపాటు రూ.ఆరు లక్షలు అందించాలని, ఎస్సీ కేటగిరిలోని మూడు ఉప కులాలకు మూడు కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి బడ్జెట్‌లో రూ.వెయ్యి కోట్లు కేటాయించాలన్నారు. అనంతరం తహసీల్దార్ కృష్ణనాయక్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనువాస్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పెరిక మునికుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఏలూరు శ్యామ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లింగాల వీరయ్య, నియోజకవర్గ కన్వీనర్ కోరబోయిన లింగస్వామి, మండల పట్టణ అధ్యక్షులు పొట్లపల్లి నర్సింహగౌడ్, కూరెళ్ల శ్రీను, నాయకులు భాస్కర్‌రావు, అశోక్, మహాలింగం, లక్ష్మయ్య, వాసుదేవ్, పబ్బు వెంకటేశ్వర్లు, దుర్గయ్య పాల్గొన్నారు.



చిట్యాల : ధర్నా చేస్తున్న బీజేపీ దళిత మోర్చా నాయకులు

తహసీల్దార్‌కు వినతి

కనగల్ : కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిక్లరేషన్ హామీని తక్షణమే అమలుచేయాలని బీజేపీ దళిత మోర్చా మండల అధ్యక్షుడు ఆదిమళ్ల దేవేందర్ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ పద్మకు వినతి పత్రం అందజేశారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింత ముత్యాలరావు, మండల అధ్యక్షుడు పులకరం భిక్షం, ప్రధాన కార్యదర్శి దాసరి వెంకన్న, చెదురుపల్లి సైదులుగౌడ్, పంతంగి సైదులు, మండల కార్యదర్శి చింతల శంకర్, యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధులు వట్టికోటి దుర్గ, కానుగు గోపి, కానుగు నాగరాజు, ఈశ్వర భిక్షం, బొమ్మపాల గణేశ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఎస్సీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని బుధవారం మునుగోడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ నరేందర్‌కు వినతిపత్రం అందజేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య , జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్‌గౌడ్, బొడ్డు నాగరాజుగౌడ్, కమ్మంపాటి నర్సింహ, అక్కెనపల్లి సతీష్, వడ్డెపల్లి శంకర్, పందుల సురేష్, దాం విష్ణు, బ్రహ్మచారి, క్రాంతికుమార్, నగేష్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

చండూరు : ఎస్సీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని కోరుతూ బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్‌ఐ కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు గుండెల యాదగిరి, పోతపాక సాంబయ్య, అన్నెపర్తి యాదగిరి, అసెంబ్లీ కో కన్వీనర్ కాసాల జనార్దన్ రెడ్డి, మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మాదగోని నాగార్జున, భూతరాజు శ్రీహరి, పార్టీ ప్రధాన కార్యదర్శులు శివర్ల యాదయ్య, బొబ్బిలి శివ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన



మాట్లాడుతున్న డీఎస్పీ శివరాంరెడ్డి

నల్లగొండ క్రైం, రామగిరి(నల్లగొండ): ర్యాగింగ్ చేసి జీవితాలను నాశనం చేసుకోవద్దని డీఎస్పీ శివరాం రెడ్డి విద్యార్థులకు సూచించారు. నల్లగొండ పట్టణంలోని ఆల్ఫా జూనియర్ కళాశాలలో షీ టీమ్ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలన, ర్యాగింగ్‌పై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు అడ్డుకట్ట వేసేందుకు మిషన్ పరివర్తన్‌తో జిల్లా పోలీస్ యంత్రాంగం అడుగులు ముందుకు వేసిందన్నారు. షీ టీం సిఐ కరుణాకర్, టౌటౌన్ సీఐ డానియల్, ఎస్‌ఐ నాగరాజు, ఏఎస్‌ఐ ఆర్. ఉపేందర్‌స్వామి, విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ రవికుమార్, పోలీస్ కళా బృందం సభ్యులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గీతాంజలి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాఠశాల కరస్పాండెంట్ దొంతూరి పరమేష్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మునుగోడు: మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మునుగోడు ఎస్‌ఐ సీహెచ్ వెంకటేశ్వర్లు సూచించారు. మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా మునుగోడులోని జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్‌పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. హెచ్‌ఎం సంధ్యారాణి, ఏఎస్‌ఐ అంజయ్య పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

మునుగోడు: ఆపదలో ఉన్న స్నేహితుడికి ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు తోటి స్నేహితులు. మునుగోడుకు చెందిన నిరుపేద మిర్యాల వెంకటేశం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలిసిన అతడి కుమారుడు నాగరాజు స్నేహితులు రూ. 28వేల నగదు బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో పెరమాండ్ల ప్రమోద్‌కుమార్, ప్రసాద్, కిరణ్, ఉప్పరబోయిన శివశంకర్, బొమ్మగాని అనిల్‌గౌడ్, దోమలపల్లి సతీష్, చేపూరి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విరాళాల సేకరణ

తిప్పర్తి : కేరళ రాష్ట్రంలోని వరద బాధితుల కోసం బుధవారం తిప్పర్తి మండల సీపీఎం నాయకులు విరాళాలు సేకరించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు నన్నూరి వెంకటరమణారెడ్డి, మన్నెం భిక్షం, భీమగాని గణేశ్, జానకిరాములు, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: కేరళ రాష్ట్రంలో తుఫాన్ బాధితుల సహాయార్థం చిట్యాలలో బుధవారం ఐద్వా ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యుడు జిట్ట సరోజ, బొడ్డు లక్ష్మీ, జిట్ట రమాదేవి, బొలుగూరి రాధిక పాల్గొన్నారు.

ప్రెస్ అకాడమి చైర్మన్‌కు సన్మానం

శాలిగౌరారం: రాష్ట్ర ప్రెస్ అకాడమి చైర్మన్ శ్రీనివాసరెడ్డిని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బుధవారం హైదరాబాద్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో చామల వెంకటరమణారెడ్డి, గూని వెంకటయ్య, చందు, పడాల రమేశ్, మహేశ్‌లు ఉన్నారు.

కార్గో సేవలు ప్రారంభం

కనగల్ : మండల కేంద్రంలో బుధవారం టీజీ ఆర్టీసీ కార్గో కొరియర్ సెంటర్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా కార్గో సెంటర్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆర్టీసీ అధికారులతో కలిసి నిర్వాహకులు ఆవిష్కరించారు. సిద్ధు, సింగం రవి, ఆర్టీసీ అధికారులు శ్యాంకుమార్, హరిలాల్, యాదయ్య, నవీన్‌కుమార్, స్వామి, చందు పాల్గొన్నారు.

దుస్తులు, నోట్‌బుక్స్ అందజేత



దుస్తులు అందజేస్తున్న ఫౌండేషన్ వ్యవస్థాపకుడు

నాంపల్లి : మండలంలోని దామెర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన మంగి రాణికి బుధవారం స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రీవ్యాల్ స్టడీ మెటీరియల్, నూతన దుస్తులు, నోట్‌బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని మంగి రాణి 48 సెకండ్లలో ఆసియా ఖండంలోని 47దేశాల రాజధానుల పేర్లు చెప్పడం గొప్ప విషయమన్నారు. మహేష్, మాజీ సర్పంచ్ పోలగోని శ్రీను పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఆఫీస్ జోలికొస్తే ఊరుకునేది లేదు

- రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి



మాట్లాడుతున్న చాడ కిషన్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్: బీఆర్‌ఎస్ ఆఫీస్ కూల్చివేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పదేపదే అంటున్నారని, ఆఫీస్ జోలికి వస్తే ఊరుకునేది లేదని బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన స్థలంలోనే పార్టీ కార్యాలయం నిర్మించామన్నారు. తాము చంద్రబాబు, రేవంత్‌రెడ్డి తొత్తులం కామని, అలాంటి వారికి భయపడే ప్రసక్తి లేదన్నారు. ఉద్యమకారుల జోలికి వచ్చినా, పార్టీ ఆఫీస్ జోలికి వచ్చానా సహించేది లేదన్నారు. కార్యకర్తలను ఇంటి చుట్టూ తిప్పించుకోవాలనే జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిర్మించుకోలేదన్నారు. వ్యక్తిగత కుట్రలకు ద్వేషాలకు స్వస్తి చెప్పి ప్రజలకు ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ నేతలు దృష్టి సారించాలని సూచించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ నేతలకు ప్రజా బహిష్కరణ తప్పదన్నారు. సమావేశంలో కనగల్ పీఏసీఎస్ చైర్మన్ తోటి శ్రీనివాస్, లతీఫ్, పోలె వెంకటాద్రి, కర్నాటి మల్లేశం పాల్గొన్నారు.

వైభవంగా నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠాపన



విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న భక్తులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణం రామగిరిలోని హరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో నవగ్రహ విగ్రహ పునః ప్రతిష్ఠాపన కార్యక్రమం బుధవారం వేద పండితుల ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. మూడు రోజులుగా నవగ్రహ విగ్రహాలకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. నవగ్రహాలకు హోమం నిర్వహించి పూర్ణాహుతితో ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో విగ్రహ దాతలు కొలనుపాక రవికుమార్, నోముల శ్యామ్, గురుస్వామి అశోక్, బోయపల్లి లక్ష్మణ్‌గౌడ్, బూరుగు బాల మల్లయ్య ఆలయ చైర్మన్ కుమార్, సెక్రెటరీ బోయపల్లి లక్ష్మణ్ గౌడ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

9న నిరసనలు

నల్లగొండ టౌన్: కార్పొరేట్లకు అనుకూలంగా బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 9న వాడవాడలా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం దొడ్డి కొమరయ్య భవన్‌లో జరిగిన సీఐటీయూ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్.లక్ష్మీనారాయణ, దబ్బికార్ మల్లేష్, సైదులు, దండంపల్లి సత్తయ్య, చింతపల్లి బయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

చండూరు(గట్టుప్పల్): జిల్లా కేంద్రంలో ఈ నెల 9న నిర్వహించే సదస్సును జయప్రదం చేయాలని సీపీఎం నాయకులు గట్టుప్పల్ మండలం వెల్మకన్నె, నామాపురం, తేరట్‌పల్లి, ఖమ్మగూడెం, అంతంపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. బొట్ట శివకుమార్, అచ్చిన శ్రీనివాసులు, వల్లూరి శ్రీశైలం, జేరిపోతుల ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు: సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 9న నల్లగొండలో నిర్వహించే సభను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం మునుగోడుతో పాటు వివిధ గ్రామాల్లో సీపీఎం నాయకులు జీపుజాతా చేపట్టారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం,మల్లేష్, ముత్యాలు, ధనంజయ్యగౌడ్, యసరాని శ్రీను, లింగస్వామి పాల్గొన్నారు.

జీఓ 33ను రద్దు చేయాలి

నల్లగొండ టూటౌన్: విద్యార్థుల స్థానికతకు అడ్డుగా ఉన్న జీఓ నం. 33ను తక్షణమే రద్దు చేయాలని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

శాలిగౌరారం: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురికి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి అందజేశారు. అన్నెబోయిన సుధాకర్, బండారు మల్లయ్య, నూక కిశోర్, బొడ్డు నగేశ్, నాగయ్య, రమేశ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని వినతి

చిట్యాల: కాలుష్యం వెదజల్లుతున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్టేట్ మైన్స్ అండ్ జియాలజీ ప్రిన్సిపల్ సెక్రటరి సురేంద్రమోహన్‌కు ఆరెగూడం గ్రామానికి చెందిన చిట్యాల మండల రైతు సంఘం అధ్యక్షుడు లడే రాములు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ ఆరెగూడం, పెద్దకాపర్తి, పిట్టంపల్లి గ్రామాల పరిధిలో పలు పరిశ్రమలు కాలుష్యం వెదజల్లుతున్నాయని, దీంతో ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని వివరించారు. పరిశ్రమల కారణంగా పంట పొలాలు దెబ్బతింటున్నాయని వివరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు నంద్యాల శ్రీను, రాచమల్ల జానయ్య, నాగంపల్లి శ్యామ్, నాగంపల్లి కిశోర్, మురాల లింగస్వామి, కొలను లింగారెడ్డి, దొడ్డి నర్సింహ, వినయ్, నర్సింహాచారి పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తుడు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

తిప్పర్తి : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి దుర్గయ్య అన్నారు. బుధవారం తిప్పర్తి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఆయన పర్యటించారు. కాలనీలో ఎంతమందికి జ్వరాలు వస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్వం వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఇళ్లలో నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. నీరు నిల్వ ఉంటే దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. అనంతరం డ్రెయినేజీల్లో దోమల మందు పిచికారీ చేయించారు. ఈకార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రదీప్‌బాబు, వెంకటేశ్వర్లు, రామ్మోహనాచారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని తిప్పర్తి ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి సూచించారు. బుధవారం తిప్పర్తి గ్రామపంచాయతీ పరిధి చిన్నాయిగూడెం గ్రామంలో దోమల నివారణ మందు పిచికారీని ఆయన పరిశీలించారు.

పీహెచ్‌సీ తనిఖీ

నార్కట్‌పల్లి : వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్‌ఓ పుట్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం నార్కట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు పట్టిక, ఓపీ రిజిస్టర్, పరిసరాలను పరిశీలించారు. ఆయన వెంట వైద్యాధికారి ఆదిత్య, సీహెచ్‌ఓ శ్రీరాములు సిబ్బంది ఉన్నారు.



పీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్

ఉపాధ్యాయులకు సన్మానం

మర్రిగూడ: మండల పరిధిలోని దామెరభీమనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను బుధవారం ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనునాయక్, ధనలక్ష్మీ, సంజీవ, మాస బాలరాజు, వేణు, అక్బర్, దీవంత, జంగయ్య, శ్రీను, లచ్చిరాం, కృష్ణ, వె

సమ్మెను జయప్రదం చేయండి

మర్రిగూడ : గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 8న చేపట్టే ఒక్క రోజు సమ్మెలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ మండల సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య కోరారు. బుధవారం ఎంపీడీఓ జి.చినమునయ్యకు సమ్మె నోటీసు అందజేసి మాట్లాడారు.

నోట్‌బుక్స్ అందజేత

నల్లగొండ టౌన్: నేస్తం సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం సొసైటీ కార్యాలయంలో హెచ్‌ఐవీ బాధిత చిన్నారులకు నోటుపుస్తకాలు, బ్యాగులు, కంపాక్స్ పౌష్టికాహార సామగ్రి అందజేశారు. జిల్లా ఏఆర్టీ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హర్ష, సాజిద్ అలీ, సొసైటీ వ్యవస్థాపకుడు కె.వెంకన్న, చామంతి, గోవర్ధన్, మధు, స్వాతి పాల్గొన్నారు.

ఆండాల్ అమ్మవారి తిరునక్షత్ర పూజలు



రామగిరి ఆలయంలో అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని శ్రీ భక్తాంజనేయ సహిత సంతోషిమాత ఆలయంలో ఆండాల్ అమ్మవారి తిరునక్షత్ర కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గోదాదేవి–రంగనాథులను ప్రత్యేకంగా అలంకరించారు. వేద పండితులు పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా రామగిరిలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో బుధవారం శ్రీ ఆండాల్ అమ్మవారి తిరునక్షత్రం సందర్భంగా అమ్మవారికి అర్చకులు అభిషేకం, ఊంజల్ సేవ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

శాలిగౌరారం: శాలిగౌరారం ప్రాజెక్టు వద్ద ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో బుధవారం ఆండాల్‌దేవి తిరునక్షత్ర పూజలు వైభవంగా జరిగాయి. మహిళల సామూహిక కుంకమార్చన చేశారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు శేషభట్టర్ నర్సింహాచార్యులు, రత్నమాచార్యులు, జగన్మోహనాచార్యులు, స్థానికులు చామల వెంకటరమణారెడ్డి, వాణి, చందు, నాగభాను, పడాల అంతయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.